# జగిత్యాల జిల్లాలో ఘోర విషాదం

## - కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి






ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

గురువారం 21 మే 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





- కీలక శాఖల్లో ఖాళీలు..
- అస్తవ్యస్తంగా మండల పాలన
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలోనే దుస్థితి
- రెవెన్యూలో "నాయబ్" లేరు.. రైతుల కష్టాలు తీరేదెన్నడు..?
- ముగ్గురు హెచ్ఎంల నిరాకరణతో ఎట్టకేలకు ఎంఈఓ నియామకం

వివరాలు 9లో..

# ఇన్‌చార్జ్‌ల పాలన ఇంకెన్నాళ్లు..!?



చిగురుమామిడి/మే ఓ, ప్రజా జ్యోతి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలంలో పాలన 'ఇన్‌చార్జ్'ల భుజస్కంధాలపైనే నడుస్తోంది. మండలంలో కీలకమైన శాఖలన్నీ పూర్తిస్థాయి అధికారుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. బాధ్యతలు చేపట్టడానికి సీనియర్ అధికారులు విముఖత చూపుతుండటం, ఉన్న అధికారులు సెలవులపై వెళ్లడంతో సామాన్య ప్రజలకు సేవలు అందక అగచాట్లు పడుతున్నారు. మండల యంత్రాంగంలో అత్యంత కీలకమైన రెవెన్యూ



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన



## - రాజకీయాలు మాని అభివృద్ధికి సహకరించాలి
## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

కొనరావుపేట, మే.20(ప్రజాజ్యోతి) ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివ ఎట మండలంలోని పల్లిమక్త గ్రామంలో పల్లిమక్త ఎల్లమ్మ గుడి నుంచి వరకు సుమారు రూ.1.65 కోట్ల సీఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న రహదారి పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.



# కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ సడన్ రైడ్స్

## - హోటళ్లు, లాడ్జిలు, జ్యువెలరీ షాపుల్లో తనిఖీలు

# కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ సడన్ రైడ్స్

## – హోటళ్లు,లాడ్జీలు,జ్యువెలరీ షాపుల్లో తనిఖీలు



**కరీంనగర్ క్రైం,మే 20,ప్రజాజ్యోతి:** కరీంనగర్ నగరంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తూ నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం పలు జ్యువెలరీ షోరూంలు, హోటళ్లు,లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.భద్రతా ప్రమాణాలు,సీసీ కెమెరాల పనితీరు,సందర్శకుల నమోదు విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు.జ్యువెలరీ షోరూంలలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు,హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సీపీ ఆదేశించారు.అర్హత కలిగిన భద్రతా సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు ఎమర్జెన్సీ అలారమ్ వ్యవస్థలను పోలీస్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు.హోటళు ,,లాడ్జీల నిర్వాహకులు గదులు అద్దెకు ఇచ్చే ముందు కస్టమర్ల ఆధార్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా పరిశీలి ంచాలని,ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ చేయాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని హెచ్చరించారు.అన్ని వ్యాపార సముదాయాలు, హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని,వీడియో బ్యాకప్ వ్యవస్థలు సక్రమంగా ఉండాలని సీపీ స్పష్టం చేశారు.భద్రతా ప్రమాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ నగర భద్రతలో వ్యాపా ర సంస్థల యాజమాన్యాలు భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు.ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఏసీపీలు వెంకటస్వామి,వేణుగోపాల్,వాసాల సతీష్, ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.



# రైతులను నిలువునా దోచుకుంటున్న "బ్రోకర్ " కాంగ్రెస్ !?

## –జెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కొత్తపల్లి , మే 20 (ప్రజాజ్యోతి )** ఆరుగాలం రైతు కష్టించి పండించిన పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని ఇబ్బందుల గురి చేస్తుందని, ప్రధానంగా నాణ్యమైన ఏ గ్రేడ్ పంటలను సైతం బి గ్రేడ్ గా మార్చడం , తాలు, తరుగు పేరిట కోతలు విధించి కాంగ్రెస్ సర్కార్ మిర్రర్లతో కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తు, కాంగ్రెస్ పెద్ద బ్రోకర్ గా మారిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం కొత్తపల్లి మండలంలో పంట కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక అధికార యంత్రాంగం తీరు పై ధ్వజమెత్తి మాట్లాడారు. నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే 'బి–గ్రేడ్'గా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిల్లర్లతో కొమ్మక్కై రైతులను నిలువునా ముంచే కొత్త తరహా దోపిడీకి తెర లేపిందని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17% ఉండాల్సిన తేమ శాతం 11%కి పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 7 కిలోల ధాన్యాన్నినష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగిపోతున్నారని ఆయన ధ్వజమెత్తారు. గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో సంచికి 5–6 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ కూడా అదే బాటలో ప్రయాణిస్తుందని , అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తున్నందుకు సిగ్గుండాలన్నారు. జిల్లావ్యాప్తంగా పంట కొనుగోలు మందకొడిగాకొనసాగుతున్నాయని , రైతులకు పంటపై ఏలాంటి ఆంక్షలు , కోతలు విధించకుండా పంట కొనుగోళ్ళను చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రధానంగాఎలాంటి తాలు ,తరుగు కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలనీ, కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను వెంటనే రెట్టింపుచేయాలని,నాణ్యమైన ధాన్యాన్ని బి–గ్రేడ్ కింద కొంటున్నమిల్లర్లపై,బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, చీటింగ్ కేసులు నమోదు చేయాలనీ ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే అకాల వర్షాలతో రైతాంగం పంట నష్టపోకుండా టార్పాలిన్ లను సరఫరా చేయాలని , కాటా చిట్టి ప్రకారమే పేమెంట్ చేయాలని , బి కేటగిరి మోసాలను అరికట్టాలని, రవాణా సౌకర్యం మెరుగుపరచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి సర్పంచులు కోమటిరెడ్డి అంజన్ కుమార్ నునుగొండ మానస ప్రవీణ్ ఉప సర్పంచ్ అరే నరేష్ కట్ల వెంకటేష్ సీనియర్ నాయకులు గుంజేటి శివకుమార్ జవ్వాజి రమేష్ కించ శేఖర్ సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి కడార్ల రతన్ కుమార్ కట్ల శ్రీనివాస్ సోమినేని కరుణాకర్ ఇల్లెందుల ఆనంద్ మెరుగు మల్లేశం బైరెడ్డి వంశీ కూరగాయల మల్లేశం పాల శీను తదితరులతోపాటు వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హెల్త్ సెంటర్‌లను పరిశీలించిన డీఎంహెచ్‌వో



**కరీంనగర్ బ్యూరో,మే 20 (ప్రజాజ్యోతి )** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ బుధవారం పీఓఎంఎచ్ఎన్ డాక్టర్ సనా జవేరియతో కలిసి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు.అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, హాజరు రిజిస్టర్, ఎన్‌సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్, ఓపీ రిజిస్టర్, సిబ్బంది పనితీరు తదితర అంశాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.అనంతరం విద్యానగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న హెచ్‌పి వీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలందరూ తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నివారణకు సహాయపడుతుందని తెలిపారు.మహిళా సంఘ సభ్యులతో సమావేశమైన డీఎంహెచ్‌వో ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని సమయానికి వైద్య సేవలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాజి యా ఫాతిమా, డాక్టర్ సాహితీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్,డీజిల్‌పై వ్యాట్ తగ్గించకపోవడం సిగ్గుచేటు



**చొప్పదండి, మే 20 ( ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచారని గగ్గో లు పెడుతున్న కాంగ్రెస్ ప్రభు త్వం రాష్ట్ర లో మాత్రం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించక పోవడం సిగ్గుచేట ని చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్ విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి వ్యాట్ తగ్గించి లీటర్ పెట్రోల్, డీజి ల్ ధరలపై ఉపశమనం కలిగిస్తుం టే, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజల రక్తాన్ని పిండుకోవడమే ధ్యేయంగా పెట్టుకుందని ఆరోపించారు. బడ్జెట్ సాకులు చెప్పడం మాని, తక్షణమే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించి సామాన్య ప్రజల కు ఊరట కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడలరాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ధాన్యం లోడింగ్ అన్ లోడింగ్ త్వరితగతిన చేయాలి

**ఐకెపి సెంటర్ ను పరిశీలించిన సిరిసిల్ల ఆర్డీవో ఎన్. రవీందర్ రెడ్డి**



గంభీరావుపేట మే 20 ( ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలంలో బుధవారం సిరిసిల్ల డివిజన్ ఆర్డిఓ ఎన్. రాజేందర్ రెడ్డి, తాసిల్దార్ మారుతి రెడ్డి తో కలిసి గంభీరావుపేట లోని ఐకెపి సెంటర్, మరియు మండలంలోని జానకిరామా రైస్మిల్, ,అంజనీ పుత్ర రైస్ మిల్, సందర్శించి ధాన్యం కొనుగోలువేగవంతం చేయాలని , కొనుగోలు చేసిన ధాన్యం ను మిల్లులకు వెంట వెంటనే పంపించాలని మరియు మిల్లులో దిగుమతి చేసుకొనుటకుగాను సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు .ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ లు ప్రశాంత్,సత్యనారాయణలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**బండపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ,మే.20:ప్రజాజ్యోతి.గ్రామాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారుచందుర్తి మండలం బండపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు

**వేములవాడ,మే.20:ప్రజాజ్యోతి.**



రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈ డి లైట్స్ వల్లకళ్లుకనిపించకుండ పోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈ డి లైట్స్ వస్తున్నా యి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదుగతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూ డా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ల వలన ఎదురుగా వచ్చే వాహ నా లు కనబడక కళ్ళు మసక బారి ఏమీ కనపడకుండా పోయి ప్రమా దాలుజరిగే అవకాశాలుమెండుగా ఉన్నాయి సంబంధిత అధి కారులు వాహ నాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ ఈ డి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మెడికల్ షాపులు బంద్ ప్రశాంతం

గంభీరావుపేట మే 20 ( ప్రజా జ్యోతి): ఆన్లైన్ మందుల విక్రయాల విధానం ఈ-ఫార్మసీ చిన్న తరహా మెడికల్ వ్యాపారుల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోందని, దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గంభీరావుపేట మండలంలోని మెడికల్ వ్యాపారులు నిరసన గళమెత్తారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం గంభీరావుపేట మెడికల్ షాపులయజమానులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి తమ నిరసన తెలిపారు. ఉదయం నుంచే మెడికల్ షాపుల యజమానులు దుకాణాలను తెరవకుండా ఆందోళనలో పాల్గొన్నారు. ఈ-ఫార్మసీ విధానం అమల్లోకి వస్తే స్థానికంగా ఉన్న వేలాది చిన్న మెడికల్ షాపులు మూతపడి, లక్షలాది మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ సంస్థలు ఇస్తున్న ఆఫర్లతో తాము పోటీ పడలేకపోతున్నామని, దీనివల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని వారు పేర్కొన్నారు. . ఆన్లైన్ వేదికల ద్వారా నకిలీ మందులు విక్రయించే అవకాశం ఉందని, తద్వారా రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.




మందుల అమ్మకాల్లో నాణ్యత, నిబంధనల అమలులో ఈ-ఫార్మసీ సంస్థల వల్ల అనేక లోపాలు జరుగుతాయని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, చిన్న వ్యాపారుల ప్రయోజనాలను కాపాడాలని, రోగుల ఆరోగ్య హితం కోరి ఈ-ఫార్మసీ విధానాన్ని పూర్తిగాఉపసంహరించుకోవాలని మెడికల్ షాప్ యజమానులు డిమాండ్ చేశారు. మెడికల్ షాపులు బంద్ అవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## నీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలి

**- నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.**



కరీంనగర్ కార్పొరేషన్, మే 20 (ప్రజాజ్యోతి ) నగర వ్యాప్తంగా త్రాగు నీటి సరఫరా పై ప్రతి రోజు సప్లై ప్రకారం తనిఖీ రిపోర్ట్,ఆక్షన్ ప్లాన్ వివరాలను అందించాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా లో భాగంగా బుధవారం రోజు నగరంలోని హై లెవల్ పరిదిలోని పలు డివిజన్లలో పర్యటించారు. త్రాగు నీటి సరఫరా తీరును అకస్మికంగా తనిఖీ చేశారు. పలు నివాస గృహాలను అధికారులతో కలిసి సందర్శించి... నీటి సరఫరా ఒత్తిడిని స్వయంగా పరిశీలించారు. పలు నివాస గృహాల యజమానులను నీటి సరఫరా సమయం ప్రకారం సరఫరా అవుతుందా...? లేదా...?, నీటి సరఫరా లో ప్రెషర్ ఎలా వస్తుందనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. హైలెవల్ నీటి సరఫరా అవుతున్న పలు డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి లీకేజీలు తనిఖీ చేశారు. వేసవి కాలం నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా తీస్కోవల్సిన జాగ్రత్త చర్యల పై పలు సూచనలు చేస్తూ సమ్మర్ ఆక్షన్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసే దిశగాఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో వేసవి కాలంలో తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. లో లెవల్, హై లెవల్ పరిదిలో ఎక్కడ త్రాగు నీటి సమస్య రాకుండా వేసవి సమ్మర్ ఆక్షన్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా డివిజన్ల వారిగా డీఈ, ఏఈ అధికారులు, ఫిట్టర్, లైన్ మెన్ సిబ్బంది మంచి నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. నీటి సరఫరా సమయంలో ఫీల్డ్ లెవల్ లో తిరుగుతూనీటి సరఫరా పైపులను తనిఖీ చేస్తూ పైపులైన్, వాల్వ్ లీకేజీలను గుర్తించాలన్నారు. గుర్తించిన లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన ఎప్పటికప్పుడు అరికట్టాలని ఆదేశించారు. లీకేజీలు,లో ప్రెషర్ విషయంలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు స్పందించి వాటిని వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ఏఈ, డీఈ లు నీటి సరఫరా పర్యవేక్షణకు సంబంధించిన తనిఖీ రిపోర్ట్, ప్రణాళిక వివరాలను ప్రతి రోజు అందించాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా రిజర్వాయర్ వారిగా సమయం ప్రకారం నీటి సరఫరా చేయాల ని... ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీస్కోవాల న్నారు. నీటి సరఫరా లో లీకేజీలను అరికట్టి వాల్వ్ రిపేర్ మరమ్మ తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎండ తీవ్రత పెరిగే కొద్దీ డిమాండ్‌కు అనుగుణంగా నీటి సరఫరా వ్యవస్థను సిద్ధం చేస్కోవాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా నగరంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ సతీష్, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపం లో రోడ్డు ప్రమాదం

**వేములవాడ,మే.20:ప్రజాజ్యోతి.**బస్సు, అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం ఢీకొన్న ఘటనలో డ్రైవర్ పై ఎగిరిపడ్డ అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనంపలువురికిస్వల్ప గాయాలు స్థానికుల సహాయంతో ఆసుపత్రి కి తరలింపుఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందిఘటన స్థలానికి చేరుకున్న పోలీ సులు వివరాలు సేకరిస్తున్నారు



# బండి సంజయ్ కేంద్ర మంత్రి గా ఉంటే కేసు విచారణ ఎలా సాధ్యం?

## – సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం




**కరీంనగర్ టౌన్, మే 20 (ప్రజాజ్యోతి )** మైనర్ బాలికను వేధించి, అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ కేసులో తన తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పనిచేస్తున్న బండి సంజయ్ అధికారంలో ఉండగా కేసు విచారణ ఎలా సాధ్యమని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఒక ప్రకటనలో అన్నారు. సామాన్యుడు నేరం చేస్తే ఫోక్సో చట్టంలో సీట్ వేస్తారా? పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. నేరారోపణ ఉన్న తన కొడుకును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గా ఉన్న బండి సంజయ్ 9 రోజులు పోలీసులకు దొరకకుండా తన కొడుకును ఎందుకు కాపాడాడని, నేరం చేయనప్పుడు కోర్టు ముందు లొంగిపోయి విచారణ ఎదుర్కొనవచ్చు కదా. సామాన్యుడి కొడుకు నేరం చేస్తే తన తల్లిదండ్రులను తీసుకొచ్చి పోలీస్ స్టేషన్లో కూర్చుండబెట్టి తన కొడుకు ఆచూకీ తెలపమంటూ వేధించే పోలీసు అధికారులు బండి సంజయ్ కొడుకు విషయంలో ఎందుకు వెనకాడారని అన్నారు. ఇప్పటికీ బండి సాయి భగీరథ ఫోన్ స్వాధీనం చేసుకున్నప్పటికీ అందులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు సిమ్ మాయం చేసి ఎక్కడో పోయిందని దొంక తిరుగుడు సమాధానాలు చెప్పన్నారని అన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిగా ఉంటే బాధితురాలికి న్యాయం జరగదని, ఈ కేసు సజవుగా విచారణ కొనసాగదని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డుపై బైఠాయించి రైతులు ధర్నా రాస్తారోకో

## – గన్నిసంచల కొరత తీర్చాలి



**గంభీరావుపేట మే 20 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున తెలంగాణ స్థూపం వద్ద కామారెడ్డి-సిద్దిపేట ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున రైతులు బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ధాన్యాన్ని రోడ్డుపై పోసి నిరసన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూకం వేయడంలో ఆలస్యం అవుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అందుబాటులో గన్నిసంచులు లేవని, 30 వేల గన్ని బ్యాగులు అవసరం ఉంటే 10000 మాత్రమే ఉన్నాయని సెంటర్ ఇన్చార్జ్ చెప్తున్నారని తెలిపారు. ఇలా అయితే ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# నిమ్మనపల్లిలో అనుమానాస్పద వ్యక్తులు

## -పాత సెల్ ఫోన్లకు ప్లాస్టిక్ వస్తువులు అమ్మకాలు

## – పోలీసులకు పట్టించిన సర్పంచ్



**పెద్దపల్లి, ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి:** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పాత మొబైల్ ఫోన్లకు బదులుగా ప్లాస్టిక్ వస్తువులు ఇస్తున్న ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్ అప్రమత్తంగా వ్యవహరించి పోలీసులకు అప్పగించారు.గ్రామంలో తిరుగుతూ ప్రజల వద్ద నుంచి పాత మొబైల్ ఫోన్లు సేకరిస్తున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ రమేష్ వారిని ప్రశ్నించి, అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల రమేష్ మాట్లాడుతూ, గ్రామాల్లో పాత మొబైల్ ఫోన్లకు బదులుగా ప్లాస్టిక్ వస్తువులు ఇస్తామంటూ తిరుగుతున్న వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాత మొబైల్ ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులకు ఇవ్వడం వల్ల సైబర్ నేరాలు, ఇతర అక్రమ కార్యకలాపాలకు అవకాశం ఉండొచ్చని హెచ్చరించారు.గ్రామ ప్రజలు అనుమానాస్పద వ్యక్తులను నమ్మకుండా వెంటనే గ్రామ పెద్దలు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# పొలాలల్లో రైతులు పంట వ్యర్థాలను కాల్చవద్దు

## – మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్



**చొప్పదండి, మే 20 (ప్రజాజ్యోతి):** రైతులు తమ పంట పొలాలలో పంట వ్యర్థాలను కాల్చవద్దని చొప ్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు. బుధ వారం ఆయన మాట్లా డుతూ పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పొగ, విషవాయువులు గాలిలో కలిసి యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదాలు ఉన్నాయన్నారు. వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, నేల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. నేలలోని ముఖ్యమైన సూక్ష్మజీ వులు, పోషకాలు కాలిపోయి భూసారం తగ్గిపోతుందని పేర్కొన్నా రు. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలను ఆయన తెలియజేశారు. పంట వ్యర్థాలను రోటవేటర్తో కలియదున్ని డీకంపోజర్లు చల్లడం ద్వారా ఒక ఎకరా కి 300 రూపాయల ఖర్చుతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చని సూచించారు.

# వెల్జిపురం గ్రామంలో కాత్యాయని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం



**ఇల్లంతకుంట మే 20(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపురం గ్రామంలో కాత్యాయిని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిర కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యమే మన ప్రధాన లక్ష్యం. కంటి చూపు సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామంలో మరిన్ని నిర్వహిస్తాం" అని తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మం దులు, కళ్లద్దాలు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉన్నత వైద్యానికి సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, కంకణాల శ్రావణి నరేష్ రెడ్డిలిమాజీ సర్పంచ్ గుండ వెంకటేశం వార్డు సభ్యులు, బొజ్జ శ్రీనివాస్, సంగేపు వేణు, ముత్తవ్వ, దేశెట్టి కవిత బాబు చందర్, బొల్లారం ప్రసన్న కుమార్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 23 నుండి కూనారం పరిశోధన కేంద్రంలో విత్తన వారోత్సవాలు

## జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర

**పెద్దపల్లి, ప్రతినిధి మే - 20 ప్రజా జ్యోతి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలో భాగంగా, కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఈ నెల 23 నుండి 30 వరకు విత్తన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కూనారం పరిశోధన కేంద్రం కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూనారం పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన అత్యుత్తమ రకం "కూనారం సన్నాలు కె.ఎన్.ఎమ్ 1638 ఫౌండేషన్ విత్తనం సుమారు 250 క్వింటాళ్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, ?10 కిలోల విత్తన సంచి ధర రూ. 750 గా ఉందని, ఈ రకం విత్తనం కొనుగోలు చేయడానికి ఆసక్తి కలిగిన రైతులు ఈ నెల 22వ తేదీ నుండి అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామని, ?పరిమిత పరిమాణంలో విత్తనాలు అందుబాటులో ఉన్నందున, ప్రాంతీయ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని విత్తన బుకింగ్ ఇతర పూర్తి వివరాల కోసం 833 3818202 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని డాక్టర్ బి. సతీష్ చంద్ర ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### పెద్దబొంకూర్, పూసాల రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే-19 ప్రజా జ్యోతి;**జిల్లాలో రైతులు విక్రయిస్తున్న ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అన్‌లోడింగ్ చేసి నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రైస్ మిల్లర్లను ఆదేశి ంచారు. మంగళ వారం సాయంత్రం కలెక్టర్ పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌లోని రాఘువేంద్ర రైస్ మిల్, సుల్తానాబాద్ మండలం పూసాలలోని మహేష్ రైస్ మిల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా అన్‌లోడింగ్ చేసి నిల్వ చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం దిగుమతులను వేగవంతంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వలు, అన్‌లోడింగ్ పరిస్థితులు, వాహనాల నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ పర్యటనలో పౌర సరఫరా సిబ్బంది మహేష్ , రవీందర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మండల విద్యా వనరుల కేంద్రమును విద్యాశాఖాధికారి జి.శారద తనిఖీ



**పెద్దపల్లి, ప్రతినిధి మే- 20 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద, సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ మల్లేష్ గౌడ్ బుధవారం రోజున పెద్దపల్లి మండల విద్యా వనరుల కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన సిబ్బందిని గుర్తించి, అటెండెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేయడం జరిగిం ది.? ఆకస్మిక తనిఖీ అనంతరం డిఈఓ ఎంఆర్‌సి సిబ్బందితో ఒక ప్రత్యేక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో జరుగుతున్న క్యాస్ట్ అప్డేటింగ్ ఝుర్వ ఖజూఝ్ఱశీఅ, విద్యార్థుల Promotion Activity (2026-27) ఆన్‌లైన్ స్టేటస్‌ను క్షుణ్ణంగా విశ్లేషించి, పనులను వేగవంతం చేయడానికి తగిన సలహాలు, సూచనలు అందించారు.?డిఈఓ కార్యాలయం నుండి వచ్చే ఆదేశాలకు సకాలంలో స్పందించి, అప్పగించిన విధులను నిర్ణీత సవ ుయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే విధులు సక్ర మంగా నిర్వహించని వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీస ుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# తురుతగతిన ధాన్యం కొనుగోలు చేయాలి

### -తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నాయకులు



**గంభీరావుపేట మే 20 (ప్రజా జ్యోతి);** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ బిజెపి నాయకులతో కలిసి బుధవారం ఎమ్మా ర్వో గారికి వినతి పత్రం సమర్పించారు .అనంతరం కోడె రమేశ్ మాట్లాడుతూ, రైతు చెమటను గౌరవించాల్సిన ప్రభుత్వం, నిర్లక్ష్యంతో రోడ్డున పడేసింది. రాష్ట్రంలో రైతుల పండించిన ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో సరిపడా స్థలం లేక రోడ్డుపై మండుటెండలో సైతం ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పలు పోసి కొనుగోలు కేంద్రాలలో పలు సమస్యలతో రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ధాన్యం కాంటాలు కాకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా ధాన్యం కుప్పలు ఉండడం వల్ల వాహనదారులకు ఇబ్బంది జరిగినా ప్రభుత్వ అధికారులది మరియు ప్రభుత్వానిదే బాధ్యత. రైతు కష్టం ప్రభుత్వానికి కనిపించడం లేదా? ధాన్యం కొనుగోలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమవడంతో పాటు ఇప్పటివరకు పచ్చి రొట్టె ఎరువ ులు ( జీలుగు పెసర వంటివి.) అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ప్రజా పాలన అంటూ కాలయాపన చేస్తుంది తప్ప రైతులకు అవసరమైన వాటిని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుం దని చెప్పడానికి ఇదే పెద్ద ఉదాహరణ. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, రైతు వ్యతిరేక ప్రభుత్వంగా చరిత్రలో మిగిలిపోతుందని రైతు ఆవేదనను అర్థం చేసుకోని పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు రాజు సర్పంచ్ పొన్నాల మహేష్ నాయకులు రాజేందర్ రెడ్డి సర్వోత్తమ్ దేవేందర్ గౌడ్ రవీందర్ దేవేందర్ యాదవ్ మల్లేష్ గౌడ్ పూల్య నాయక్ నర్సింలు శ్రీనివాస్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించం

### వడ్ల కొనుగోళ్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే హక్కే లేదు ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి,;**పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తిగా పారదర్శకంగా జరుగుత ున్నాయని, రైతుల ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. ఆధారాలు లేకు ండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నాయకులకు హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహి ంచిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వడ్ల కొనుగోళ్లపై అవగా హన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. “దయ్యాలు వేదాలు వల్లించినట్టు బీఆర్ఎస్ నేతల మాటలు ఉన్నాయి.. రైతులను మోసం చేసిన చరిత్ర వారిదే” అంటూ తీవ్ర విమర్శలు గుప్పిం చారు.రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లలో పెద్దపల్లి నియోజకవర్గం నాలుగో స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతుల వద్ద క్వింటాలుకు 10 నుంచి 15 కిలోల వరకు కోతలు విధించి రైతన్నల నడ్డి విరిచారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించామని, టేలాండ్ ప్రాంత రైతులకు కూడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఎలాంటి కోతలు లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని వివరి ంచారు. మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోళ్లు చేపట్టి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, మార్కెటింగ్ సమస్యలు ఉన్నా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం భరిస్తోందని పేర్కొ న్నారు. బీఆర్ఎస్ నాయకులు అక్రమ దందాల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, ఇసుక మాఫియా, మట్టి అక్రమ రవా ణా ఎవరి హయాంలో జరిగిందో ప్రజలకు బాగా తెలుసని అన్నారు. “మట్టి అమ్ముకునే చరిత్ర మీది.. అక్ర మాల గురించి మీకున్న అనుభవం మాకెవరికీ లేదు” అంటూ ఎద్దేవా చేశారు. పజా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ రైతులను మభ్యపెట్టి కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళం సృష్టించాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. కేటీఆర్, హరీష్ రావు ప్రోత్సాహంతో బీఆర్ఎస్ నేతలు నిరాధార విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్రిపెల్లి శుభకార్యములో పాల్గొన్న ప్రభుత్వవిప్.



వేములవాడ,మే,20:ప్రజాజ్యోతి.వేములవాడ రూరల్ మండలం లోని మర్రిపల్లి గ్రామం లో కాంగ్రెస్ నాయకుడు చింతల్కోటి రవీం దర్ మనుమరాలు కాంగ్రెస్ నా యకుడు చింతలకోటి రాజు కువ ూర్తె సారీ ఫంక్షన్ కు హాజరు అయ్యి శుభాకాంక్షలు తెలియజే సి ఆశీ స్సులు అందించిన వేము లవాడ ఎమ్మెల్యేప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయన వెంట కా ర్యక్రమంలో మార్కెట్ కమిటీ చై ర్మన్ రొండి రాజు రూరల్ మండ లంఅధ్యక్షులుసోయినేని కరుణా క ర్,మర్రిపల్లిసర్పంచ్ఇల్లేందులలాస్య ప్రణీత్ వట్టేముల సర్పంచ్ రంగు వెంకటేష్ గౌడ్ మూడపల్లి సర్పంచ్,సంట ి అంజిబాబు ముస్తాబాద్ సర్పంచ్ మట్టా వేంకటేశ్వర రెడ్డి సీనియర్ కాంగ్రెస్నాయకులు వకుళ భరణం శ్రీనివాస్ వంగపల్లి మల్లేశం జహిరి సురేశ్ మారం రా జేశంవేలుపులరాజురోమలప్రవీణ్ బొడ్డు ప్రశాంత్ బత్తిని ఎల్లగౌడ్ బండా శ్రీనివాస్ వెలిచాలమల్లేశం తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

– ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్

–బక్రీద్ పండుగ నేపథ్యంలో పీస్ కమిటీ సమావేశం

**పెద్దపల్లి, ప్రతినిధి మే-20 ప్రజా జ్యోతి;** ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ సూచించారుఈ నెల 28న జరగనున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించేందుకు పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ మాట్లాడుతూ, పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలను



పాటించాలని కోరారు. గతంలో మాదిరిగానే పెద్దపల్లి ప్రజలు మత సామరస్యంతో కలిసిమెలిసి ఉంటూ, ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.పండుగ వేళ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్ రావు, కె.నరేష్, జె.నరేష్‌తో పాటు వి విధ మతాల పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన

– రాజకీయాలు మని అభివృద్ధికి సహకరించాలి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

**కొనరావుపేట, మే.20(ప్రజాజ్యోతి)** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం కొనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామంలో పల్లిమక్త ఎల్లమ్మ గుడి నుంచి వరకు సుమారు రూ.1.65 కోట్ల సీఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న రహదారి పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గ్రామాల మధ్య రహదారులు మెరుగుపడితే రవాణా సౌకర్యాలు పెరగడంతో పాటు రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.జగిత్యాల జిల్లా పొలాసా తరహాలో వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఆధునిక రైతు విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణపై శిక్షణ అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడా ఆపడం లేదని ఆయన విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల విస్తరణలో వెనుకడుగు వేయడం లేదన్నారు.



ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.అభివృద్ధికి రాజకీయ పార్టీలతో సంబంధం ఉండకూడదని, ప్రజల అవసరాలే ప్రభుత్వానికి ముఖ్యమని స్పష్టం చేశారు. కొనరావుపేట మండలంలో కొన్ని గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన సర్పంచులు లేకపోయినా అభివృద్ధి పనులు సమానంగా చేపడుతున్నామని అన్నారు. అయితే కొందరు వ్యక్తులు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి గ్రామీణ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం లభించనుంది. స్థానిక ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సర్పంచ్ జిన్నా అనూష ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్,డైరెక్టర్ లు నాయిని ప్రభాకర్ రెడ్డి,వెంగలి వెంకన్న గౌడ్,సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్, గ్రామపంచాయతీ పాలకవర్గం వివిధ గ్రామాల సర్పంచులు మహిళా సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో ప్రభుత్వ విప్‌ను కలిసిన ఆర్డీవో

**వేములవాడ,మే.20:ప్రజాజ్యోతి.** వేములవాడ డివిజన్ నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన కె.ఎస్.బి. కుమారినియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్‌తో మర్యాదపూర్వక భేటీ వేములవాడ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన కె.ఎస్.బి. కుమారికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు పుష్పగుచ్చం అందజేసిన ఆర్డీవో కె.ఎస్.బి. కుమారి



# 22న పెద్దపల్లి దేవస్థాన భూముల వార్షిక వేలం

– ఈవో ముద్దసాని శంకర్ ప్రకటన విడుదల



శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము

**పెద్దపల్లి ప్రతినిధి, మే 20 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి పట్టణంలోని శ్రీ సీతా రామ చంద్రస్వా మి దేవస్థానం ఆధ్వర్యంలో దేవాలయానికి చెందిన భూము లను వార్షిక కౌలు విధానంలో వేలం ఎ య్యనున్నట్లు దేవాదాయ శాఖ కార్యని ర్వాహణాధికారి ముద్దసాని శంకర్ తెలిపారు.దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములను 15-05-2026 నుండి 14-05-2027 వరకు ఒక సంవత్సరకాలానికి కౌలుకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి లోని సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరణాస్తు ర సుమును చెల్లించి హాజరుకావాలని సూచించారు. సర్వే నంబర్ 934లో ఉన్న 11 ఎకరాలు 24 గుంటల భూమికి రూ.50 వేల ధరణాస్తు రుసుము నిర్ణయించినట్లు తెలిపారు.వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వ హించబడుతుందని, ఆసక్తి గల రైతులు, కౌలుదారులు సమయానికి హాజరై పాల్గొనాలని ఈఓ ముద్దసాని శంకర్ కోరారు.

# కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

రావుల శ్రీనివాస్ గౌడ్



**తిమ్మాపూర్ మే 20 ( ప్రజాజ్యోతి ) :-** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పేది ఒక్కటి చేసేది ఒక్కటి అని కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు పత్రిక ముకంగా మాట్లాడుతు ఇటీవల జ రిగిన ఐదు రాష్ట్రాల ఎన్ని కలు జరిగేదాకా ఎలాంటి చార్జీలు పెంచని కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు జరిగిన తరువాత పెట్రోల్,డీజిల్ ధరలు రెండు సార్లు పెంచిడం వల్ల సామాన్య ప్రజల పై భారం పడింది వాహన దారులకు పెను భారం ఐయ్యింది, వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకుంటే రాబోయే గ్రేటర్ హైదరాబాద్, స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీఎన్నిక లలో గుణపాఠం చెప్పడం జరుగుతుంది. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి అని పేర్కొన్నారు.

## సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య చొరవతో రాజాపూర్‌లో 25 కేవీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**రామగిరి, మే 20 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో తలెత్తిన విద్యుత్ సమస్యను సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ప్రత్యేక చొరవతో వేగంగా పరిష్కరించారు. గ్రామంలోని 15 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఓవర్‌లోడ్ కారణంగా మంగళవారం రాత్రి సాంకేతిక లోపం ఏర్పడి విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్య గురించి తెలిసిన వెంటనే సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య విద్యుత్ శాఖ డీఈ, ఏఈ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టారు. ముందుగా గ్రామంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో పాటు, భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని అధికారులను కోరారు. సర్పంచ్ సూచనల మేరకు విద్యుత్ శాఖ అధికారులు బుధవారం గ్రామంలో కొత్త 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు . దీంతో గ్రామంలో విద్యుత్ సమస్య పూర్తిగా పరిష్కాం మైంది. గ్రామ సమస్యపై వెంటనే స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించిన సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య సేవలను గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి, లైన్మెన్ రమేష్, జేఎల్ఎం అంజి, వార్డు సభ్యులు పుల్లెల సుజాత, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ సలీం కుటుంబానికి చేయూత



**జమ్మికుంట, మే20 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిది లోని ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ సలీం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ పెద్ద అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచేందుకు తెలంగాణ పద్మశాలి చేనేత ఐక్య వేదిక మహిళా విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కందికట్ల పద్మ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం సంచి, రూ. 2,000 నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కందికట్ల పద్మ మాట్లాడుతూ... గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే మంచి వ్యక్తి సలీం అకాల మరణం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సలీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సలీం చికిత్సకు భారీగా ఖర్చులు అయ్యాయని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి మరికొందరు దాతలు కూడా సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## వరుస దేవాలయ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

-నిందుతుని వద్ద బంగారు పుస్తెలు,వెండి కళ్ళు,2 వేల నగదు కార్ జాకి మరియు స్పీకర్లు స్వాధీనం.

-నిందితునిపై చందుర్తి సర్కిల్ పరిధిలో ఏడు కేసులు నమోదు.

- వివరాలు వెల్లడించిన చందుర్తి సి.ఐ రవీందర్.



**కొనరావుపేట, మే .20(ప్రజా జ్యోతి)**కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన బాబు,(36) జల్సాలకు అలవాటు పడి సులభమార్గంలో డబ్బులు సంపాదించాలనుకొని నిర్ణయించుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో, కొలనూరు ఎల్లమ్మ దేవాలయంలో, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో, కొండాపూర్ పెద్దమ్మ దేవాలయంలో, భూక్యారెడ్డి తండా జగదాంబ దేవాలయంలో,




రామన్నపేట దాసాంజనేయ దేవాలయంలో మరియు రుద్రంగి మండలం మడేలయ్య దేవాలయలలో దొంగతనాలకి పాల్పడి, జల్సాలు చేసి, మిగిలిన దొంగిలించిన సొత్తును వేములవాడలో విక్రయించేందుకు వెళ్తుండగా పల్లిమక్త గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీస్ వారిని చూసి పరిపోతుండగా బాబు ని అదుపులోకి తీసుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో దొంగలించిన రెండు స్పీకర్లు, ఒక కార్ జాకీ, బంగారు పుస్తెలు, 2 వేల నగదు నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో దొంగలించిన వెండి కళ్ళు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించరు. నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన కొనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు విశాల్, జగన్, నాగరాజు లను సి.ఐ అభినందించారు.

# లా అండ్ ఆర్డర్ పటిష్టంగా అమలు చేయాలి

-రూరల్ ఏసిపి విజయ్ కుమార్

- రామడుగు పోలీస్ స్టేషన్ తనిఖీ

**రామడుగు, మే 20 ( ప్రజా జ్యోతి)** మండలంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేయాలని రూరల్ ఏసిపి విజయ్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం రామడుగు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి స్టేషన్ లోని సిడి ఫైల్స్ ,స్టేషన్ సంబంధించిన రికార్డులను, పెండింగ్ లో ఉన్న కేసుల ఫైల్స్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పెట్రోలింగ్ తప్పక ండా చేయాలని, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్



చేయాలని,పోలీసులు తప్పకుండా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల ద్వారానే మానసిక,శారీరక దృఢత్వం

-నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ బ్యూరో, మే 20( ప్రజాజ్యోతి )** క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుందని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నగరంలో యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాల నేపథ్యంలో మూడో రోజు బుధవారం జిల్లా యువజన క్రీడా శాఖ, టూరిజం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో "హెరిటేజ్ వాక్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పచ్చా జెండా ఊపి అంభేద్కర్ స్టేడియం నుండి హెరిటెజ్ వాక్ ర్యాలీని ప్రారంభిచారు. వారసత్వ సంపద, సంస్కృతిని కాపాడుకోవాలనే గొప్ప సందేశంతో సాగిన హెరిటేజ్ వాక్ లో క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నగర ప్రధా న వీదుల గండా ఉత్సాహాంబరితంగా భారీ ర్యాలీ చేశారు. అనంతరం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ వరెంధర్ రెడ్డి అంభేద్కర్ స్టేడియంలో కొనసాగుతున్న ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సం ధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ"క్రీడల్లో రాణించాలంటే శారీరక దృఢత్వం చాలా ముఖ్యం అన్నారు. వేసవి శిక్షణ శిబిరాల్లో క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన నైపుణ్యాలను నేర్చుకోవాలని పిలుపు నిచ్చారు. మన వారసత్వ సంపదను, సంస్కృతిని కాపాడుకోవడంలో యువత పాత్ర చాలా ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఎంవైబి కో ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, ఓలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి, హెరిటేజ్, టూరిజం శాఖ ప్రతినిధులు, వివిధ క్రీడా సంఘాల నిర్వాహకులు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ కమిటీ) నియామకం


AGRICULTURAL TECHNOLOGY MANAGEMENT AGENCY (ATMA), RAJANNA SIRCILLA
BLOCK FARMERS ADVISORY COMMITTEE (BFAC), Vemulawada DIVISION, RAJANNA SIRCILLA DISTRICT (Block period 2026-27 and 2027-28 i.e. 2 years)

| S.No. | Name of the Farmer | Father's Name / Husband Name | Member (Farmer/SC/ST/Women) | Village | Mandal | Mobile Number |
|---|---|---|---|---|---|---|
| 1 | Musku Mukunda Reddy | Mallareddy | Chairman BTT Vemulawada/OC/Men | Ramaraopalli | Chandurthi | 9440074611 |
| 2 | Duddeti Laxmi | Thirupathi | Agriculture Farmer/BC/Women | Marupaka | Vemulawada Urban | 9989451178 |
| 3 | Erram Sathaiah | Rajaram | Agriculture Farmer/BC/Men | Anupuram | Vemulawada Urban | 9502600441 |
| 4 | Vankayala Bhumaiah | Lingaiah | Agriculture Farmer/SC/Men | Rudravaram | Vemulawada Urban | 9441974067 |
| 5 | Chenadi Shyamala | Govardhan | Agriculture Farmer/OC/Women | Hanmajipet | Vemulawada Rural | 9502791884 |
| 6 | Banda Srinivas | Kondaiah | Agriculture Farmer/BC/Men | Venkatampally | Vemulawada Rural | 9295607726 |
| 7 | Jagiri Suresh | Narsaiah | Agriculture Farmer/BC/Men | Marripalli | Vemulawada Rural | 9000006193 |
| 8 | Myadari Laxmirajam | Buchiramulu | Agriculture Farmer/SC/Men | Kishtampeta | Chandurthi | 9848138780 |
| 9 | Daram Lahari | Ramachandram | Agriculture Farmer/BC/Women | Chandurthi | Chandurthi | 9502462433 |
| 10 | Kuragayala Shekar | Ramulu | Agriculture Farmer/BC/Men | Vemulawada | Vemulawada Urban | 9290126457 |
| 11 | Mitta Kankaiah | Ramaiah | Agriculture Farmer/BC/Men | Vemulawada | Vemulawada Urban | 9963647813 |
| 12 | Ponaganti Nirmala | Mallesham | Agriculture Farmer/BC/Women | Vemulawada | Vemulawada Urban | 8121345156 |
| 13 | Panduga Lavanya | Chandraiah | Agriculture Farmer/SC/Women | Ramannapeta | Konaraopet | 9949662348 |
| 14 | Bejugam Dharmaiah | Bhoomaiah | Agriculture Farmer/SC/Men | Shivangalapalli | Konaraopet | 9963820520 |
| 15 | Banoth Thirpathi | thowrya | Agriculture Farmer/ST/Men | Bhukya Reddy Thanda | Konaraopet | 9177778350 |
| 16 | Katkuri Das | Rajaiah | Agriculture Farmer/SC/Men | Rudrangi | Rudrangi | 9866818762 |
| 17 | Desaveni Srinivas | Chinnarajam | Agriculture Farmer/BC/Men | Rudrangi | Rudrangi | 6302733089 |
| 18 | Pidugu Laxmi | Lachireddy | Agriculture Farmer/OC/Women | Rudrangi | Rudrangi | 9989727741 |
| 19 | Gunti Thirupathi | Narsaiah | Agriculture Farmer/BC/Men | Boinpalli | Boinpally | 9704219718 |
| 20 | Ireddy Rajyalaxmi | Hanmantha Reddy | Agriculture Farmer (OC) Women | Manwada | Boinpally | 8367042043 |
| 21 | Gudi Srinivas Reddy | Jalapathi Reddy | Agriculture Farmer/OC/Men | Thadagonda | Boinpally | 9490029787 |
| 22 | Chandragiri Thirupathi | Lachaiah | Agriculture Farmer/BC/Men | Korem | Boinpally | 9989428433 |
| 23 | Pole Padma | Srinivas | Agriculture Farmer/BC/Women | Vilasagar | Boinpally | 9951363573 |
| 24 | Chandragiri Padma | Mysaiah | Agriculture Farmer/SC/Women | Sthambampalli | Boinpally | 8008814245 |
| 25 | Kuragayala Srinivas | Mallesham | Horticulture (BC) Men | Shatrajpally | Vemulawada | 8125691142 |
| 26 | Bomma Mahesh | Balaiah | Fisheries (BC) Men | Rudravaram | Vemulawada Rural | 8106021298 |

BTT Convener & Assistant Director of Agriculture (R)
Vemulawada Division

**వేములవాడ,మే,20:ప్రజాజ్యోతి.** వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ కమిటీ) నూతన కమిటీని నియమిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారువేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన ముస్కు ముకుంద రెడ్డిగా,25 మంది కమిటీ సభ్యులుగా నిమిస్తూ అధికారులు ఉతర్వులు జారీ చేశారుఆత్మ కమిటీ గ్రామీణ రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను చేరవేయడం లక్ష్యంగా ఆత్మ కమిటీ సమర్థవంతంగా పనిచేస్తోంది రైతులకు వ్యవసాయంలో నూతన టెక్నాలజీ, పంటల నిర్వహణ, నీటి వినియోగం, మార్కెటింగ్ విధానాలు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు నూతన ఆత్మ కమిటీ కి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### – భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ.

**కొనరావుపేట, మే.20(ప్రజా జ్యోతి)** రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్య కొనుగోలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో కోనరావుపేట తహసిల్దార్ కార్యాలయం లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సేపధ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. లేదంటే భారతీయ జనతా పార్టీ పక్షాన రైతులకు అండగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు ,కార్యవర్గ సభ్యులు కదర్ల వికాస్ , సీనియర్ నాయకులు జింక వెంకటి, అబ్బసాని రాములు, మోత్కు మోహన్, చల్ల జితేందర్ రెడ్డి, పొన్నం మహేష్, బూర్ల శంకర్, నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మందుల విక్రయాలకు నిరసనగా బోయినిపల్లిలో ఫార్మసీలు బంద్




**బోయినిపల్లి,మే 20 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండల కేంద్రంలో ఆన్‌లైన్ మందుల విక్రయాలకు నిరసనగా బుధవారం మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. జిల్లా డ్రగ్గిస్ట్ అండ్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు ఫార్మసీ యజమానులు షాపులను మూసివేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ మండల సభ్యుడు బిల్ల సత్యం మాట్లాడుతూ కార్పొరేట్ ఈ–ఫార్మసీల భారీ డిస్కౌంట్ల వల్ల సంప్రదాయ మెడికల్ షాపులు నష్టపోతున్నాయని, డ్రగ్గిస్ట్‌ల ఉపాధి ప్రమాదంలో పడుతో దన్నారు. ఏఐ ఆధారంగా నకిలీ ప్రిస్క్రిప్షన్లతో యాంటీబయాటిక్స్, మత్తు మందుల విక్రయాలు పెరగడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో అమల్లోకి వచ్చిన హోమ్ డెలివరీ నిబంధనలను వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కొదురుపాక వద్ద డివైడర్ ను ఢీకొన్న ఉపాధ్యాయుడు హెల్మెట్ తో తప్పిన ప్రాణాపాయం

**బోయినిపల్లి,మే 20 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న పెరుక వెంకటేశ్వర్ రావు ప్రభుత్వం చేపట్టిన జనగణన కార్యక్రమంలో భాగంగా సర్కిల్ నెంబర్–12లో ఎన్యూమరేషన్ విధులు నిర్వహించి కరీంనగర్‌కు వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు.బోయినిపల్లి మండలంలోని కొదురుపాక రూసో కాలేజీ సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. హెల్మెట్ ధరించి ఉండటంతో తలకు



పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## సీఈఐఆర్ టెక్నాలజీతో సెల్‌ఫోన్ రికవరీ




**కరీంనగర్ క్రైం,మే 20,ప్రజాజ్యోతి:** సీఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి కరీంనగర్ రూరల్ పోలీసులు యజమానికి బుధవారం అప్పగిం చారు.రూరల్ సీఐ నిరజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ం.చొప్పదండి ప్రాంతానికి చెందిన వోల్లల శివకుమార్ బొమ్మకల్‌లోని ఎస్ఎఫ్ఎస్ ఫంక్షన్ హాల్ వద్ద తన ఓప్పొ సెల్‌ఫోన్‌ను పోగొట్టుకు న్నాడు.దీనిపై ఆయన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ టెక్నా లజీ సహాయంతో సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి హుస్నాబాద్‌లో గుర్తించారు.అనంతరం ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడికి అం దజేశామని తెలిపారు,సెల్‌ఫోన్ ట్రేసింగ్‌లో కీలకంగా వ్యవహరించిన టీం కానిస్టేబుళ్లు రాంసాయి,సుప్రియలను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

## వడదెబ్బతో మహిళా రైతు మృతి..



**కోనరావుపేట, మే .20(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలంలోని వటటిమల్ల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. వడదెబ్బకు గురై లచ్చువ్వ (55)అనే మహిళా రైతు మృతి చెందారు. ఆమె భర్త లచ్చిరెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం.. లచ్చువ్వ బుధ్ఎవారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి వచ్చారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఇంటికి చేరుకున్న వెంటనే ఆమె అస్వస్థతకు గురయ్యారు. వడదెబ్బ కారణంగానే ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. మృతరాలికి నలుగురు కుమార్తెలు ఉన్నారు. లచ్చువ్వ అకాల మరణంతో ఆ కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన .దాసరి కనకమ్మ మృతిపై శ్రీనిధి. ఆర్. ఎమ్ .ఆర్. దుర్గాప్రసాద్ విచారణ



**కాల్వ శ్రీరాంపూర్ మే 20 ప్రజా జ్యోతి** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మొట్లపల్లి గ్రామానికి చెందిన. దాసరి కనకమ్మ .ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందింది .కనకమ్మ మృతి పై శ్రీనిధి ఆర్. ఎమ్ .ఆర్. దుర్గాప్రసాద్ .బుధవారం రోజున విచారణ చేపట్టారు. విచారణ చేపట్టిన ఆర్ఎం ఆర్ దుర్గా ప్రసాదును. సర్పంచ్ తు ల మనోహర్రావు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సెక్రటరీ మహేందర్ రెడ్డి. వార్డు సభ్యులు రాందేని రాజేశం. సీసీ ఉపేంద్ర సిఏలు .రాణి. ఉమా .రేవల్లి స్వరూప. తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీల కోసం చామనపల్లిలో చలివేంద్రం ఏర్పాటు



**ధర్మారం,మే20(ప్రజాజ్యోతి):** ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలకు తాగునీటి సమస్య ఏర్పడుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఉపాధి కూలీలు ఎండాకాలంలో ఇబ్బందులు పడకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు తెలిపారు.చలివేంద్రాన్ని సర్పంచ్ రేవతి నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిగుళ్ల కవిత సతీష్ రెడ్డి,వార్డు సభ్యులు మందపెల్లి సాయి, రాపెల్లి శ్రీకాంత్,బెదుగం హారిక అంజయ్య,నిట్టు లక్ష్మి రాయలింగు,తిగుళ్ల రవళి కిరణ్, దాసరి సాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ చందు,గ్రామ నాయకులు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేయూత ఫించన్ లబ్ధిదారులకు ఇంటింటికీ ఫేస్ రికగ్నిషన్



**ధర్మారం,మే20(ప్రజాజ్యోతి):** ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి గ్రామంలో చేయూత పథకం కింద ఫించన్ పొందుతున్న లబ్ధిదారుల ఈ-కేవైసీ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది.గ్రామ సర్పంచ్ నందాల మల్లేశం, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ ఐలవేణి తిరుపతి స్వయంగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఫేస్ రికగ్నిషన్ విధానంలో ఈ-కేవైసీ పూర్తి చేస్తున్నారు.వేసవి తీవ్ర ఎండల కారణంగా వృద్ధులు,దివ్యాంగులు ఇబ్బందులు ఎదకుండా ఇంటి వద్దకే వెళ్లి ఈ-కేవైసీ నిర్వహిస్తున్నామని సర్పంచ్ నందాల మల్లేశం తెలిపారు. జూన్ 15వ తేదీలోపు చేయూత ఫించన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ సూచించారు.

### వడదెబ్బతో రైతు మృతి.. నర్సింగాపూర్‌లో విషాదం

**ధర్మారం, మే 20 (ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మ ండల ం లోని నర్సింగాపూర్ గ్రావ ానికి చెందిన రైతు చామ లచ్చిరెడ్డి వడదెబ్బకు గురై మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం,లచ్చిరెడ్డి మంగళవారం వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్లగా తీవ్ర ఎండల ప్రభావంతో అస్వస్థతకు మృతి చెందినట్లు తెలిసింది.రైతు ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇటీవల మండలంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు



## చిగురుమామిడి లో

# "ఇన్‌చార్జ్"ల పాలన ఇంకెన్నాళ్లు....?

**కీలక శాఖల్లో ఖాళీలు..అస్తవ్యస్తంగా మండల పాలన**

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలోనే దుస్థితి**

**రెవెన్యూలో "నాయబ్" లేరు.. రైతుల కష్టాలు తీరేదెన్నడు..?**

**ముగ్గురు హెచ్‌ఎంల నిరాకరణతో ఎట్టకేలకు ఎంఈఓ నియామకం**



**చిగురుమామిడి/మే 20,** ప్రజా జ్యోతి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలంలో పాలన 'ఇన్‌చార్జ్'ల భుజస్కంధాలపైనే నడుస్తోంది. మండలంలో కీలకమైన శాఖలన్నీ పూర్తిస్థాయి అధికారుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. బాధ్యతలు చేపట్టడానికి సీనియర్ అధికారులు విముఖత చూపుతుండటం, ఉన్న అధికారులు సెలవులపై వెళ్లడంతో సామాన్య ప్రజలకు సేవలు అందక అగచాట్లు పడుతున్నారు .మండల యంత్రాంగంలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖ ప్రస్తుతం దిక్కులేనిదిగా మారింది. గతంలో ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తాసిల్దార్ స్వరూపరాణి పదోన్నతిపై వెళ్లడంతో గత రెండు నెలల ంగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. కొత్త అధికారి రాకపోవడంతో భూ సంబంధిత సమస్యలు, ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే రైతులు, విద్యార్థులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రైతుల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి.?చిగురుమామిడి మండల విద్యాశాఖలో గడిచిన కొన్నేళ్లుగా ఇన్‌చార్జ్ పాలనే కొనసాగుతోంది. మూడు నెలల క్రితం వరకు సుందరగిరి జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం పావని ఇన్‌చార్జ్ ఎంఈఓగా ఉండగా, ఆమె వ్యక్తిగత కారణాలతో విదేశాలకు వెళ్లారు.తదుపరి బాధ్యతలు చేపట్టాలని ముల్కనూర్ హెచ్‌ఎం శోభారాణి, రేకొండ హెచ్‌ఎం విజయలక్ష్మి, రామంచ హెచ్‌ఎం దామోదర్‌లను కోరగా వారు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో సీనియార్టీలో నాలుగో స్థానంలో ఉన్న ఇందుర్తి జెడ్పీ స్కూల్ హెచ్‌ఎం జయప్రద బాధ్యతలు చేపట్టారు.గతంలో యూరియా నిల్వల విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు అప్పటి కలెక్టర్ పమేల సత్పతి మండల వ్యవసాయ అధికారి మల్లేశంను సస్పెండ్ చేశారు. అప్పటి నుండి తాటిపల్లి పూర్ణచందర్ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. అటు ఐకేపీ ఏపీఎం మండల రజిత స ందీర్ఘ సెలవులో ఉండటంతో గన్నేరువరం ఏపీఎం శ్రీనివాస్ అదనపు బాధ్యతలు మోస్తున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏపీఓ రాజయ్య బదిలీపై వెళ్లగా,చాలా కాలంగా ఈసీ రాజు కే ఆ బాధ్యతలు అప్పగించారు. మండలం వైద్య అధికారి సందీప్ రెడ్డి ముది మాణిక్యం వైద్య అధికారి ఉండగా, అతనికి మండల ఇన్ చార్జి వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఎంపీ ఓ బండా రాజశేఖర్ డిప్యూటేషన్ పై హుజురాబాద్ కి వెళ్ళగా, ఇన్ చార్జి ఎంపీఓగా కిరణ్ కొనసాగుతున్నారు. అంతేకాదు ఎంపీడీవో విజయ్ కుమార్ డిప్యూటేషన్ పై చిగురు మామిడి కి రావడం జరిగింది. ఎంపిడివో కూడా ఇన్ చార్జి అధికారి గానే కొనసాగుతున్నారు.మండలంలోని కీలక శాఖలన్నీ ఇన్‌చార్జ్‌ల చేతిలో ఉండటంతో నిర్ణయాల అమలులో జాప్యం జరుగుతోందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, చిగురుమామిడి మండలానికి పూర్తిస్థాయి అధికారులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి..



**కోనరావుపేట, మే .20(ప్రజా జ్యోతి )** పెండింగ్ సమస్యలు పరిష్కరించడం కోసం సమ్మెబాట పడతామని బుధవారం మండల ఐకెపి వివో ఏ లు కొనరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి కు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర కమిటి ఏకాభిప్రాయం సమ్మె చేయాలని నిర్ణయించడం జరిగిందని .దీర్ఘకాలికంగాపెండింగ్ వున్న సమస్యలను పరిష్కరించలని శాంతియుతా నిరవదిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వంవివో ఏలకు కనీస వేతనం 20,వేలు ఇవ్వాలని .సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ వర్తింపచేయాలి.అర్హులైన వివో లకు సీసీలుగా పదోన్నతి కల్పించాలి సాధారణ ఆరోగ్య భీమా వర్తింపచేయాలి టాబ్ సౌకర్యం కల్పించాలి 58 జేవోను సవరించాలని అన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఅరుణోదయ వివో లు మనీషా సంధ్య సంతోష కవితా శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-బీఎల్ఏలను నియమించి బూత్ స్థాయిలో రాజకీయ పార్టీలు పర్యవేక్షణ చేయాలి
రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే-20: (ప్రజాజ్యోతి)** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 నాటి ఎస్ఐఆర్ ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు.ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారుజూన్ మొదటి వారంలో మండల స్థాయిలో బీఎల్వోలు, బీఎల్ఏలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. జూన్ 15 నుంచి 24 వరకు ఎస్ఐఆర్లో పాల్గొనే బీఎల్వోలు, ఇతర సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని చెప్పారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నుంచి నమోదు ఫారాలు స్వీకరిస్తారని తెలిపారు. 2002 ఎస్ఐఆర్ జాబితాలో లేని ప్రతి ఒక్కరూ తిరిగి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు.డ్రాఫ్ట్ జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సరిగా కాకపోతే ఎన్నికల అధికారులు సంబంధిత వారికి నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఆ సమయంలో భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం పుట్టిన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని చెప్పారు. ఓటర్లు ఙశీవతీ.వఙఱ.ఙ్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఫారం-6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దారులు బయోమెట్రిక్ చేయించుకోగలరు

**ఇల్లంతకుంట మే 20 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తేదీ 21 5/ 2026 నుండి 23/ 5/ 2026 వరకు చేయూత పెన్షన్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల బయోమెట్రిక్ ఫోటోను క్యాప్చర్ చేయడం జరుగుతు ందనీ ఈ అవకాశాన్ని చేయూత పెన్షన్ దారులు ఉపయోగించుకోవాలని గ్రామ కార్యదర్శి రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు వారి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఫోన్ నెంబర్ తీసుకొని రాగలరనీ తెలిపారు

## ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా రాయికల్ బంద్ విజయవంతం



**రాయికల్, మే 20 (ప్రజా జ్యోతి)** ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థలు అమలు చేస్తున్న భారీ డిస్కౌంట్ విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాయికల్‌లో నిర్వహించిన బంద్ విజయవంతమైంది.రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ నుంచి శివాజీ చౌరస్తా వరకు సభ్యులు ర్యాలీ నిర్వహించి వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసివేయించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి తమ డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఆన్‌లైన్ మందుల విక్రయాల వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రజల ఆరోగ్య భద్రతకూ ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గరిపల్లి శ్రీనివాస్‌తో పాటు సభ్యులు శ్రీనివాస్, ఇమ్రాన్ హసం, విశ్వనాథం, రాంకిశోర్, రమేశ్, నాగమల్ల శ్రీకర్, నర్సయ్య, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదులకు అతీతంగా విద్యాభ్యాసం

భవిష్యత్‌కు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
కరీంనగర్ సమ్మర్ క్యాంపులు విద్యలో వినూత్న ప్రయోగం

**కరీంనగర్ బ్యూరో,మే 20( ప్రజాజ్యోతి )** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులు విద్యారంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. జిల్లా కలెక్టర్ మరియు సమగ్ర శిక్ష చైర్‌పర్సన్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ క్యాంపులు కొనసాగుతున్నాయి.

**15 రోజుల ప్రత్యేక సమ్మర్ క్యాంపులు**

మే 15 నుంచి ప్రారంభమైన ఈ 15 రోజుల సమ్మర్ క్యాంపుల్లో ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ, టీజీఎంఎస్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. జిల్లాలోని 11 ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా ఈ క్యాంపులను నిర్వహిస్తున్నాయి.విద్యా ప్రగతి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, శారీరక దృఢత్వం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై 11కు పైగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.గ్రామీణ విద్యార్థుల్లో పెరుగుతున్న ఉత్సాహంవిద్యాశాఖ అధికారుల ప్రకారం, ఈ క్యాంపులు విద్యార్థులకు తరగతి గదులకు అతీతంగా సార్థకమైన అభ్యాస అనుభవాలను అందిస్తున్నాయి. సహపాఠ్య కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

**స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులకు మంచి స్పందన**

పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నారు. శ్రీ హన్మంతరావు, శ్రీమతి భావని ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తరగతుల ద్వారా విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించు కుంటున్నారు.తరగతి గదులకు అతీతంగా జరిగే విద్యాభ్యాసం విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చేస్తుంది. ఈ క్యాంపులు కేవలం కమ్యూనికేషన్ నైపుణ్యాలను మాత్రమే కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయి. మండల విద్యాశాఖాధికారులు,స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలను క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రావు సమన్వయం చేస్తూ విద్యార్థుల పాల్గొనుటను పర్యవేక్షిస్తున్నారు. ఈ సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంపుతో పాటు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ సిద్ధతకు ఎంతో దోహదపడనున్నాయి.

**తరగతి గదులకు అతీతంగా జరిగే విద్యాభ్యాసం అవసరం"**
**-- డా. అశ్విని తానాజీ వాకడే, ఐఏఎస్**



జిల్లా విద్యాశాఖాధికారి మరియు సమగ్ర శిక్ష ఎక్స్-అఫిషియో జిల్లా ప్రాజెక్టు అధికారి డా. అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, ఈ సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సృజనాత్మక మరియు నైపుణ్యాధారిత అభ్యాస అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు.

## ఇటిక్యాల హనుమాన్ దేవాలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**రాయికల్, మే 20 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన హనుమాన్ దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా తమ్మటి నరేష్, ప్రధాన కార్యదర్శిగా సామల్ల మహేష్, కోశాధికారిగా జవ్వాజీ నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా పాలెపు దశకుమార్‌ను ఎన్నుకున్నారు. అలాగే సలహాదారులుగా కొల్లూరి వేణు, కొండ మ్యాల లింగమూర్తి, దండ వేణి గంగారాజం, కంటే నాగభూషణ్, నేతుల సోమయ్య, బొమ్మన ముత్తయ్య, గుండా ఆనంద్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిని కలుపుకొని దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షుడు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, జిల్లా ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, ఉపసర్పంచ్ సాయి రెడ్డి, గ్రామ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ముడుపుల లెక్కింపు

### ఆలయంలో పనికిరాని వస్తువుల వేలం వివరాలు



**మల్యాల, మే 20, ప్రజా జ్యోతి:** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి వారి ఆలయంలో పనికి రాని సామగ్రి ఆగు అల్యూమినియం ను ఉప్పుల సమ్మయ్య కిలో కు రూ. 240 చొప్పున, ఇనుప సామగ్రి అనుముల కనకయ్య కిలో కు రూ 26.50 చొప్పన కైవసం చేసుకున్నట్లు ఆలయ ఈవో అంజన రెడ్డి తెలిపారు. అలాగే పెద్ద హనుమాన్ జయంతి సందంభంగా భక్తులు సమర్పించిన ముడుపులు లెక్కింపు చేయగా రూ 2లక్షల,93 వెయిల,972 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో అంజన రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి, ఏ ఈఓ హరిహర్నాథ్, సూపరె ండేంట్ సునీల్ ,చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, రామేశ్వర రావు, శ్రీనివాస్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనూష , ఆలయ సిబ్బంది ఉన్నారు.



# కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ నిరసన

### –పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ఎడ్ల బండి, రిక్షా ర్యాలీ









**కలెక్టర్ కు వినతి పత్రం అందజేత కరీంనగర్, మే 20:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ , కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

**ఎడ్ల బండ్లపై నిరసనరిక్షాలతో ర్యాలీ**

నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నేతలు ఎడ్ల బండ్లపై ఎక్కి నిరసన తెలిపారు. పార్టీ కార్యకర్తలు ద్విచక్ర వాహనాలను రిక్షాలపై ఎక్కించి ఇందిరా చౌక్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెరిగిన ఇంధన ధరలను తగ్గించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు అందజేశారు.

**ఎన్డీఏ సర్కార్ సామాన్యుల నడ్డి విరుస్తోంది**

**ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ నడ్డి విరిచేలా పాలన సాగిస్తోందని విమర్శించారు. ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముందుగానే హెచ్చరించారని, ఆయన చెప్పినట్టుగానే ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజలపై భారం వేయలేదని, ఇప్పుడు మాత్రం బీజేపీ ప్రభుత్వం అధిక పన్నులతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పెరిగిన ధరలను వెంటనే తగ్గించకపోతే రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ఎన్నికల ముందు హామీలు.. తర్వాత ధరల పెంపు**

**వైద్యుల అంజన్ కుమార్**

కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలు, సెస్సుల పేరుతో ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం కష్టతరమైందన్నారు.

**ధరలు తగ్గించకపోతే బీజేపీ ఎంపీలను అడ్డుకుంటాం**

**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వ కాలంలో ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఎంపీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

**ఇంధన ధరలతో రైతులు, కార్మికుల ఇబ్బందులు**

**మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం**

మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదలతో రైతులు, ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై భారం తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**మల్యాల, మే 20, ప్రజా జ్యోతి :** అనారోగ్యంతో బాధపడుతూ గత రెండు రోజుల క్రితం మృతి చెందిన మల్యాల మండల బిజెపి మాజీ అధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇట్టి పరామర్శలో ఎమ్మెల్యే వెంట చెవుల మద్ది శ్రీనివాస్,దొంగ ఆనంద్ రెడ్డి, బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు ఉన్నారు.



# ఇస్రో ను సందర్శించిన మేడిపల్లి మండల విద్యార్థులు

**మేడిపల్లి మే 20 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల ంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి ఇటీవలి పదవ తరగతి ఫలితాలలో టాపర్స్ లు గా నిలిచినా విద్యార్థులు బుధవారం రోజున కేరళం - తిరువనంతపురం లోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ ను సందర్శించారు. మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు, మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేష్ రెడ్డి, చేపూరి నాగరాజు, బొంగొని రాజా గౌడ్, శేరు నగేష్, తేలు నరేష్, మన ఊరు ఫౌండేషన్ - వల్లంపల్లి నవీన్ రెడ్డి గార్ల ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ విజ్ఞాన యాత్రలో భాగంగా ఈరోజు ఇస్రో నిర్వహించిన ఆర్ హెచ్ -200 సౌండింగ్ రాకెట్ లాంచ్ ను ప్రత్యక్షంగా వీక్షించారు. స్పేస్ సైన్స్ మ్యూజియం ను సందర్శించి భారతీయ స్పేస్ రంగం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు హైదరాబాద్ నుండి తిరువనంతపురం వరకు వారి తొలి విమాన ప్రయాణం చిరకాలం నిలిచిపోయేలా గుర్తుండిపోతుందని



ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు మండల ఎంఈఓ లక్ష్మీనరసయ్య, పి జి హెచ్ ఎం కరుణ, మన ఊరు ఫౌండేషన్ - నవీన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నత్తనాడుకగా మక్కల కొనుగోలు కేంద్రలు



**గొల్లపెల్లి మే 20 ప్రజాజ్యోతి** గొల్లపల్లి మండలం నందిపల్లి గ్రామంలో మక్కల కొనుగోలుకేంద్రం మక్కలు పోసి నెల రోజులు గడిచిన ఇప్పటికీ సెంటర్ లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయకుండా కేవలం రెండు లారీలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది ఇప్పటికి ఇంకా 20 లారీల మక్కలు తుకానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కనీసం గన్ని సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది అన్నారు సెంటర్ లో సామాన్యులకు గన్ని సంచులు ఇవ్వకుండా వివక్షకు గురిచేస్తున్నారు అని రైతులు వాపోయారు సెంటర్ నీ అధికారాలు అధికార పార్టీ నాయకులు ఓపెన్ చేయడం మినహా పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు అక్కడి రైతులతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు ఫోన్ లో మాట్లాడి సంబంధిత అధికారులతో మాట్లాడుతాను అని హామీ ఇచ్చారు ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు లేని పక్షం లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని మాజీ జడ్పీటీసీ గోస్కుల జలంధర్ అన్నారు ఈ కార్యక్రమం లో ఇస్రాజ్ పల్లి సర్పంచ్ గోస్కుల జలంధర్ శంకర్రావుపేట్ సర్పంచ్ గోలి గంగారెడ్డి నాయకులు ఎడమల మల్లారెడ్డి చందోలి మాజీ సర్పంచ్ రవీందర్ నల్ల శ్యామ్ ఆవుల సత్యం హనుమాండ్లు అవారి చందు గంగరాజాం మరియు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో ఘోర విషాదం

## - కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

**మేడిపల్లి, మే 20 ప్రజా జ్యోతి**



మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామ శివారులోని శివగంగ కోనేరు వద్ద విషాద ఘటన చోటుచేసు ుంది. ప్రమాదవశాత్తు కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మునిగి మృతి చెందారు. వడ్లగట్ల శేఖర్ (పద్మశాలి) తన కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి తెప్ప తీసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని భోజనాలు చేస్తున్న సమయంలో తన కుమారుడు శర్విందు శివ (7), అలాగే జగిత్యాలకి చెందిన దేవనపల్లి నాగభూషణం కుమారుడు మన్విత్ సాయి (12), కుమార్తె మనస్విని (10) కనిపించకపోవడంతో కోనేరు వద్దకు వెళ్లి





చూడగా ముగ్గురు చిన్నా ులు నీటిలో మునిగి మృతి చెందినట్లుగుర్తించారు. ఈ ఘటన నపై శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ తెలిపారు. వేసవికాలంలో ముఖ్యంగా శు భకార్యాల సమయంలో పిల్లలపై తల్లిదండ్రులు, బంధువులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నీటి ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# బైక్ డిక్కీల్లో నగదు పెడితే దొంగల పాలు!

## బ్యాంకు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి: బీర్ పూర్ ఎస్సై సబ్బాని రాజు.



**బీర్పూర్, మే 20 (ప్రజా జ్యోతి):**బ్యాంకు, ఏటీఎంల వద్ద నగదు డ్రా చేసే వినియోగదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని బీర్ పూర్ ఎస్సై సబ్బాని రాజు మండల ప్రజలను హెచ్చరించారు. గత రెండు రోజులుగా పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా వరుస దొంగతనాలు జరుగుతుండటం స్థానికంగా కలకలం రేపుతోంది. బ్యాంకులు, ఆర్థిక కేంద్రాల వద్ద నిఘా ఉంచే దొంగల ముఠా.. వినియోగదారులు విత్‌డ్రా చేసిన నగదును బైక్ డిక్కీల్లో లేదా హ్యాండిల్ కవర్లలో పెట్టడాన్ని గమనించి, వారిని వెంబడించి చాకచక్యంగా దొంగిలిస్తున్నారని పోలీసులు గుర్తించారు.కావున, డ్రా చేసిన సొమ్మును ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాల డిక్కీల్లో పెట్టకుండా సురక్షితంగా వెంట ఉంచుకుని నేరుగా ఇళ్లకు చేరుకోవాలని ఎస్సై సూచించారు. బ్యాంకు పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల స్వీయ అప్రమత్తతే ఈ చోరీల నివారణకు ప్రథమ మార్గమని ఆయన స్పష్టం చేశారు.

# గోండుగూడెంలో పెళ్లికూతురిని ఆశీర్వదించిన కేడీసీసీ డైరెక్టర్ రాంచందర్ రావు



**బీర్పూర్, మే 20 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండలంలోని గోండుగూడెం గ్రామ వార్డు మెంబర్ మడవి శ్యామల-తిరుపతిల కుమార్తె మీరాజాస్మి వివాహానికి కేడీసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు హాజరయ్యారు. పెళ్లికి ఒక రోజు ముందుగానే నిరుపేద ఆదివాసి కుటుంబ నివాసానికి వెళ్లి, పెళ్లికూతురిని దీవించి శుభాకాంక్షలు తెలిపారు. తమ పిలుపును మన్నించి వచ్చినం దుకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుర్క దీపా కల్పన, పటేల్ జలపతి, సర్పంచులు హరీష్, సతీష్, ఇస్రు, ఉప సర్పంచ్ సీతారాం, విక్రమ్ బిరావ్, మండాటి సాగర్, చుంచు నరేందర్, చిత్రం శ్రీనివాస్, రాజేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.